

## బీఆర్ఎస్‌లో బీజేపీ, కాంగ్రెస్ నేతలు చేరిక



కూచారంలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, నేతలు

మనోహరబాద్, నవంబర్ 26 : ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కేసీఆర్ వెంటే ఉంటారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం కూచారంలో అంబేద్కర్ సంఘానికి చెందిన 200 మంది బీజేపీ, కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, ఎంపీపీ పురం నవనీతారవి ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి నరేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎఫ్‌డీసీ చైర్మన్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్ గౌడ్, మాంగ్యానాయక్, నర్సాగౌడ్, ఉదయ్ రంజన్‌గౌడ్, వీరేశ్, నందు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో ఇంటింటా ప్రచారం



చేగుంట మండలం వడియారంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయ రాములు, తదితరులు

చేగుంట, నవంబర్ 27:దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం మండల కేంద్రమైన చేగుంటతో పాటు పలు గ్రామాల్లో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని రెడ్డిపల్లిలో మైనార్టీ నాయకులు సాబేర్‌ఉస్సేన్,మాజీ ఎంపీటీసీ గర్దాస్ రామారావు, వడియారంలో పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయ రాములు, నార్సింగి మండలం వల్లూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఆకుల సుజాత మల్లేశం గౌడ్‌తో ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.



నార్సింగి మండల కేంద్రంలో జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీలకు చెందిన యువకులు



చేగుంట మండలం రెడ్డిపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీటీసీ గర్దాస్ రామారావు, మైనార్టీ నాయకుడు సాబేర్, తదితరులు



మనోహరాబాద్‌లో ప్రచారం చేస్తున్న గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్నెల్లి మహిపాల్‌రెడ్డి, నాయకులు



మనోహరాబాద్ మండలం కూచారంలో ప్రచారం చేస్తున్న గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేశ్ ముదిరాజ్, నాయకులు. -మనోహరాబాద్, నవంబర్ 27

# ముమ్మర ప్రచారం

తూప్రాన్, నవంబర్ 27 : ఎన్నికల ప్రచారం నేటితో ముగియనుండడంతో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా తూప్రాన్ మండలంలో నిర్వహిస్తున్న ఇంటింటి ఎన్నికల ప్రచారం జోరందుకుంది. జోష్ మీదున్న గులాబీ సైనికుల ప్రచారాల ముందు ప్రతిపక్ష పార్టీల ప్రచారాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయి. ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం రెండు జోడెడ్లుగా బీఆర్ఎస్ పాలన కొనసాగుతున్నదని సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘువేందర్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబుల్‌రెడ్డి అన్నారు. సోమవారం తూప్రాన్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన, చేపట్టబోయే సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.



తూప్రాన్ మున్సిపాలిటీలో నమూనా బ్యాలెట్ పత్రాన్ని చూపిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న చైర్మన్ రాఘువేందర్ గౌడ్



యావాపూర్‌లో టీఆర్ఎస్ కరపత్రాన్ని చూపిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మండలాధ్యక్షుడు బాబుల్‌రెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి



తూప్రాన్ మండల పరిధిలో ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్‌శ్రేణులు, కౌన్సిలర్ మామిడి వెంకటేశం



చేగుంట మండలం మక్కరాజిపేటలో ప్రచారంలో మాట్లాడుతున్న పృథ్వీరెడ్డి , మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్



మక్కరాజిపేట ఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న పృథ్వీరెడ్డి, తదితరులు

## కొత్త ప్రభాకర్‌రెడ్డికి గ్రామాల్లో భారీగా మద్దతు..

చేగుంట మండలం మక్కరాజిపేట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్‌కు గ్రామాల్లో పెద్దఎత్తున మద్దతు పలికారు.అనంతరం మక్కరాజిపేట లోని ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

-చేగుంట, నవంబర్ 27

## భక్తిశ్రద్ధలతో కార్తిక పూజలు

చేగుంట,నవంబర్27: కార్తిక పౌర్ణమి సందర్భంగా మండలకేంద్రమైన చేగుంటతో పాటు పలు గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో కార్తిక పూజలు నిర్వహించారు. చేగుంటలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం భక్తులు పూజలు చేసి, సాలగ్రామాలను బ్రాహ్మణులకు దానం చేశారు. చిట్టోజిపల్లిలోని స్వయంభూ శ్రీలక్ష్మీపద్మావతి వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద నిర్వాహకుడు చిట్టోజిపల్లికి చెందిన కిష్ట రామచంద్రం ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇబ్రహీంపూర్ శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రత్యేక కార్తిక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త కిషన్ రావు దేశ్‌ముఖ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. చేగుంటలోని శివాలయం,శివ పంచాయత్ హనుమాన్ దేవాలయంలో కార్తిక దీపాలను వెలిగించారు.



చేగుంట మహంకాళి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు